


## పాత్రికేయులు క్రియేవిటిని
# పెంపొందించుకోవాలి

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి
- మారుతున్న కాలానికి అనుగుణంగా పాత్రికేయులకు సమగ్ర అవగాహన ఉండాలి
- వార్తల సేకరణలో పాత్రికేయులు వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలి
- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- ఘనంగా పాత్రికేయుల శిక్షణా తరగతులు ముగింపు






**శామ్, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

పాత్రికేయులు క్రియేవిటిని పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పాత్రికేయులకు సమగ్ర అవగాహన ఉండాలని, వార్తల సేకరణలో పాత్రికేయులు వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే పాత్రికేయులు క్రియేవిటిని పెంపొందించుకోవాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సింగరేణి మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీ శంకర్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు బుచ్చన్న, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు, సింగరేణి డైరెక్టర్ పా బలరాం, జియం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పాత్రికేయులకు అన్ని అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. రాతి యుగం నుండి నేటి యుగం వరకు సప్తసముద్రాలు దాటిన విషయాన్ని తెలుసుకునే సమయంలో కూడా పాత్రికేయులు ఎంతో సమాచారాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నారని చెప్పారు. వార్తల సేకరణలో పాత్రికేయులు వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలని చెప్పారు. సాంకేతిక అభివృద్ధి చెందిన నేపథ్యంలో పాత ఆలోచనలను మార్చుకుంటూనే కొత్త ఆలోచనలతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన పాత్రికేయుల శిక్షణా కార్యక్రమంతో మారుతున్న సమజాంలో పాత్రికేయుల పాత్ర తదితర అంశాలపై వక్తులు ఎన్నో విషయాలపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన కల్పించారని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుకు పోవాలంటే శిక్షణ చాలా అవసరమని చెప్పారు. అన్యాయానికి గురైన బాధితులు పక్షాన న్యాయం జరిగే విధంగా వార్తలు వ్రాయాలని చెప్పారు. అనంతరం పాత్రికేయులకు శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్టిఫికేట్లు, వార్తల సేకరణపై తయారు చేసిన పుస్తకాలను అందచేశారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మేనేజర్ వెంకటేశ్, పిఆర్ఓ వనజ, ఓఎస్డీ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.









# శభాష్ శీను...

**కల్లోజిని అభినందించిన అల్లం నారాయణ**

- అదిరే వంటలు.. అద్భుతమైన ఏర్పాట్లు పట్ల హర్షం
- ఇదే రీతిన ఇతర జిల్లాల్లో నిర్వహిస్తామని కితాబు
- కల్లోజి శ్రీను కృషిని అభినందించిన అతిరథ అతిథులు
- రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా తరగతులు గ్రాండ్ సక్సెస్
- జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరైన విలేకరులు



**శామ్, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సింగరేణి మహిళా కళాశాలలో రెండు రోజుల పాటు జర్నలిస్టులకు శిక్షణా తరగతులు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఏజెన్సీ ప్రాంతంలో వందలాది మంది జర్నలిస్టులను ఏకం చేసి భారీ సంఖ్యలో శిక్షణా తరగతులకు తరలివచ్చేలా కృషి చేసిన టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్‌ను రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. రెండు రోజులు పాటు అద్భుతమైన ఏర్పాట్లు... నోరూరించే వంటకాలతో భోజనాలు.. కార్యక్రమ నిర్వహణ పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఇతర జిల్లాల్లో కూడా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని, మారుమూల ప్రాంతాలైన చర్ల, భద్రాచలం, వాజేడు, అశ్వారావుపేట ప్రాంతాల నుంచి కూడా జర్నలిస్టులు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతం చేయడం పట్ల టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ, టెంజూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వట్టికొండ రవి, సీహెచ్ నరసింహారావులతో పాటు జిల్లా కమిటీ సభ్యులను అభినందించారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన పాత్రికేయుల శిక్షణా కార్యక్రమంతో మారుతున్న సమజాంలో పాత్రికేయుల పాత్ర తదితర అంశాలపై వక్తులు ఎన్నో విషయాలపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన కల్పించారని, మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుకు పోవాలంటే శిక్షణ చాలా అవసరమని అల్లం నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రోజలు పాటు జర్నలిస్టుల శిక్షణా తరగతులకు హాజరై విజయవంతం చేసిన విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతో ఓపికతో క్లాసులు వింటూ జర్నలిజంలో మెలుకువళు నేర్చుకునేందుకు ఎంతో ఆసక్తితో ఇంత మంది తరలిరావడం హర్షణీయమన్నారు. విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# నేడు ప్రజావాణి రద్దు

**శామ్, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

13వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు డిఆర్ఓ అశోక్ చక్రవర్తి ఒక ప్రకటన తెలిపారు. పోడు పట్టాలు జారీ ప్రక్రియకు సంబంధించి జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశం నిర్వహిస్తున్న కారణంగా సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని, అధికారులు అందుబాటులో ఉండరని ఆయన సూచించారు.